RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

మెరుగు పెట్టకుండా వజ్రానికి,
కష్టాలు ఎదుర్కోకుండా
మనిషికి గుర్తింపు రాదు
- సర్వేపల్లి రాధాకృష్ణన్

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 284
బుధవారం, సెప్టెంబర్ 30, 2026 , పేజీలు - 4 వెల : 2/-

నోరు అదుపుతప్పి మాట్లాడితే
మహిళలతో కొట్టిస్తాం



హైదరాబాద్: మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొండా సురేఖ స్పష్టం చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని క్యాంపు కార్యాలయంలో అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. రూ. 60 లక్షలు విలువ చేసే చెక్కులను 111 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా నేతలకు కాంగ్రెస్ నేతలు, ప్రతిపక్ష నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.నోటిని అదుపులో పెట్టుకోవాలివర్గ విభేదాలను పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని, కొంతమంది నేతలు నోరు హద్దులో పెట్టుకోవాలని కొండా సురేఖ హితవు పలికారు. కొంతమంది నాయకులు హద్దు మీరి మాట్లాడుతున్నారని, నోరు అదుపుతప్పి మాట్లాడితే మహిళలతో చిత్తుచిత్తుగా కొట్టిస్తానని హెచ్చరించారు. ఒక్కో మహిళ నలు గురిని కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపా రు. ఇప్పటికైనా కొండా దంపతులను విమర్శించాలంటే నోటిని అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. కొండ అభిమానులను, కాంగ్రెస్ కార్యకర్తలను విమర్శించే వారు ఇకపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రతిపక్ష నేతలు నాయకులు గాలిలో కత్తులు తిప్పుతున్నారని మండిపడ్డారు. వారిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.కార్పొరేషన్ ఎన్నికలకు సన్నద్ధం కావాలిమంత్రిగా ఉండడంతో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ప్రజలకు దూరమైన విషయం వాస్తవమేనని కొండా సురేఖ క్షేత్రస్థాయిలో పర్యటించి డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

రాముడు-శివుడిపై సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
జాతీయ రాజకీయాల్లో దుమారం

- ఉత్తర, దక్షిణ భారతదేశంపై సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలతో వివాదం
- తాము ద్రావిడులమని, శివభక్తులమని ఉత్తరాది ఆర్యులని, రామభక్తులని వ్యాఖ్య
- హిందువులను విడదీసేందుకే రేవంత్ మాట్లాడుతున్నారని బీజేపీ ఆరోపణ
- రాహుల్ గాంధీ ఆదేశాలతోనే రేవంత్ ఈ వ్యాఖ్యలు చేశారని బీజేపీ విమర్శ



హైదరాబాద్:తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఉత్తర, దక్షిణ భారతదేశ ప్రజల మధ్య మత, రాజకీయ పరమైన గుర్తింపులపై ఆయన చేసిన విశ్లేషణ పెద్ద వివాదానికి దారితీసింది. రాజకీయ లబ్ధి కోసం రేవంత్ రెడ్డి సమాజంలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ తీవ్రంగా విమర్శించింది.జాతీయ రాజధాని ఢిల్లీలో జరిగిన ఒక మీడియా కార్యక్రమంలో పాల్గొన్న రేవంత్ రెడ్డి, బీజేపీ నినాదాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ సహా బీజేపీ నేతలు పదే పదే 'జై శ్రీరామ్' అని ఎందుకు అంటారని, అదే తరహాలో 'హర హర మహాదేవ్' అని ఎందుకు నినదించరని ఆయన ప్రశ్నించారు."మేం ద్రావిడులం. ఇక్కడి (ఉత్తర భారతదేశం) ప్రజలు ఆర్యులు. మేం శివ భక్తులం, ఇక్కడి ప్రజలు శ్రీరాముడి భక్తులు. బీజేపీ రాముడిని దొంగిలించింది. అది ఒక భావోద్వేగం. మోదీ గారు 'హర హర మహాదేవ్' అని ఎందుకు అనరు? బీజేపీ నేతలు వేదికపై ఆ నినాదం చేయడం మీరు ఎప్పుడైనా చూశారా? వాళ్లు కేవలం 'జై శ్రీరామ్' అంటారు. మేం 'హర హర మహాదేవ్' అంటే వారికి నచ్చదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. శివుడిని 'పేదల దేవుడు' అని, రాముడిని 'ధనవంతుల దేవుడు' అని అభివర్ణించిన ఆయన, ఇద్దరు దేవుళ్లను ప్రజలు ఆరాధిస్తారని కూడా స్పష్టం చేశారు. ఉత్తర, దక్షిణ భారతదేశ రాజకీయ సంస్కృతులు, సామాజిక గుర్తింపుల మధ్య విస్తృతమైన తేడాలు ఉన్నాయనే వాదనకు బలం చేకూర్చే క్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ మాట్లాడుతూ.. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే హిందువులను విభజించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

ఎస్ఐఆర్ వివాదంపై
కాంగ్రెస్ కీలక భేటీ



న్యూ ఢిల్లీ :ఎన్నికల సంఘం వ్యవహారశైలి, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేసేందుకు సిద్ధమవుతోంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచేం దుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిం చేందుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) మంగళవారం ఢిల్లీలో సమావేశ మైంది. ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ అమలు, ఓటర్ల జాబితాలో పేర్ల చేర్పులు, తొలగింపులకు సంబంధించిన అంశాలపై సమావేశంలో ప్రధా నంగా చర్చిస్తున్నారు. ఈ వ్యవహారంపై దేశవ్యా ప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించడంపైనా కాంగ్రెస్ దృష్టి సారించింది. పార్టీ అధ్యక్షు డు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరుగు తున్న ఈ భేటీకి మాజీ అధ్యక్షులు సో నియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ తదితరులు హాజరయ్యారు.ప్రధాని మోదీ రాజీనామా చేయాలి : ఖర్గేసీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే పదవి నుంచి తొలగిం చాలని ఈ సమావేశంలో ఖర్గే డిమాండ్ చేశారు. ఎన్నికల సంఘంలోనే భిన్నాభిప్రాయా లు వెలువడుతున్న నేపథ్యంలో సీఈసీ వ్యవహారశైలిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసేలా సీఈసీపై ఒత్తిడి తెచ్చారన్న ఆరోపణల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కోరారు. ఎన్నికల జాబితాలు, ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండేలా వ్యవస్థ పనిచేయాలని ఖర్గే అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణలో కాంగ్రెస్ తన బాధ్యతను నిర్వర్తిస్తుందని చెప్పారు.

పల్లె పండుగ 3.0ని ఘనంగా ప్రారంభించిన
కూటమి అగ్రనేతలు



నెల్లూరు జిల్లా: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పల్లె పండుగ 3.0' కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ పల్లె పండుగ 3.0 పనులను ప్రారంభించారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం రామాపురానికి చేరుకున్న వీరం తా.. పల్లె పండుగ కింద రూ. 11,085 కోట్లతో చేపట్టనున్న గ్రామీణాభివృద్ధి పనులకు శంకు స్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్, మాధవ్ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ర్యాంప్‌పై నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. కూటమి అగ్రనేతలు సభా వేదికపైకి రాగానే.. కార్యక్రమానికి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు వారికి అపూర్వ స్వాగతం పలికారు. తమ మెడలో వేసుకున్న కూటమి పార్టీల జెండాలను గాల్లో ఊపుతూ ఘనంగా స్వాగతించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని చూసి ఆనందంతో పలువురు మహిళలు డ్యాన్సులు చేశారు.సీఎం, డిప్యూటీ సీఎం సభా వేదికపై నడిచిన సందర్భంలో పలువురు అభిమానులు తమ కుర్చీల్లో నుంచే ఫోన్లలో ఫొటోలు తీశారు. కాగా, పల్లె పండుగ కార్యక్రమం సందర్భంగా గత ప్రభుత్వంలో రోడ్లు, గ్రామాల దుస్థితిని గుర్తు చేస్తూ, కూటమి ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధిని వివరిస్తూ అధికారులు ప్రజలకు వీడియో ప్రజెంటేషన్లు చూపించారు.

లీగల్ ఓటర్లను తొలగించడం
మరో ఓట్ చోరీ



న్యూ ఢిల్లీ :ఢిల్లీలోని బేలా ఎస్టేట్‌లో ఓటరు జాబితా నుంచి 727 మంది ఓటర్ల పేర్లను తొలగించడంపై ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ఓటర్ల జాబితా నుంచి 727 మంది లీగల్ ఓటర్లను తొలగించడం మరో ఓట్ చోరీ అని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన ఒక వీడియో పోస్టు చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెళ్లిపోతారని, కానీ.. ఆయన చేత ఓట్ల ను తొలగింపచేసిన వ్యవస్థ జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. 'యమునా నది ఒడ్డున బెల్లా ఎస్టేట్‌లో 728 నివసిస్తారు. సర్ ప్రకియ తర్వాత ఓటరు జాబితాలో ఒక్కరి పేరు మాత్రమే ఉంది. అంటే, 727 మంది ఓటర్ల పేర్లను తొలగించారు. ఆ ఓటర్లంతా కొన్ని దశాబ్దాలుగా అక్కడ నివసిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలతో పాటు నిరుడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వారు ఓటు వేశారు. 2023లో వారి ఇండ్లను కూల్చివేశారు. అయి నా కూడా వారు ఎక్కడికీ వెళ్లకుండా అక్కడే ఉంటున్నారు. వారి ఇండ్లను కూల్చేశారన్న నెపంతో ఓటర్ల జాబితా నుంచి వారి పేర్లను తొలగించామని అధికారులు చెబుతున్నారు. ఇంటికి, ఓటుహక్కుకు సంబంధం ఏంటి? ఇది సర్ కాదు. ఇది ఓట్ల చోరీ' అని రాహుల్ ఆ వీడియోలో వ్యాఖ్యానించారు.ఉన్న ఒక్క అవకాశాన్నీ దొంగిలిస్తున్నారు:

నిరుద్యోగులకు సర్కార్ గుడ్‌న్యూస్
'రాజీవ్ యువ వికాసం' నవంబర్‌లో ప్రారంభం

- నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించే రాజీవ్ యువ వికాస్ పథకాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
- అర్హులైన దరఖాస్తుదారులను ఎంపిక చేయాలని జిల్లాలోని కలెక్టర్ల కమిటీలను ఆదేశించారు.
- బీసీఓవర్సీస్ పథకానికి రూ. 18.40 కోట్లు మంజూరు




హైదరాబాద్:నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందించిన 'రాజీవ్ యువ వికాస్' పథకాన్ని నవంబర్‌లో ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. ఈ పథకం కోసం ఇప్పటికే వచ్చిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి, అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీలను ఆయన ఆదేశించారు.సోమవారం ప్రజాభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి బీసీ సంక్షేమ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ వర్గాలకు చెందిన 1.3 లక్షల మంది విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో ట్యూషన్ ఫీజులు, స్కాలర్‌షిప్‌ల కింద రూ. 450 కోట్లను నేరుగా జమ చేశామని భట్టి విక్రమార్క తెలిపారు."బీసీ సంక్షేమ పథకాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది. 'కాటమయ్య రక్షణ కవచాల పథకం కింద 50,000 మందికి కిట్‌లను మంజూరు చేశాం. వీరిలో 40,000 మందికి ఇప్పటికే కిట్‌లు పంపిణీ చేయగా, మిగిలిన 10,000 మందికి త్వరలోనే అందిస్తాం. ఈ రక్షణ కిట్‌ల కోసం ప్రభుత్వం రూ.60 కోట్లు ఖర్చు చేస్తోంది. హాస్టళ్లలోని విద్యార్థులకు సంబంధించిన ఆహార, సౌందర్య సాధనాల ఖర్చులను వారి ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేయాలి – భట్టి విక్రమార్క, ఉప ముఖ్యమంత్రిబీసీ ఓవర్సీస్ పథకానికి రూ. 18.40 కోట్లు మంజూరుబీసీ గురుకుల సొసైటీకి సంబంధించిన పెండింగ్ బిల్లులను తక్షణమే మంజూరు చేస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. బీసీ గురుకుల విద్యా సంస్థల కోసం శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. .

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి వివాదం. హైకోర్టు కీలక ఆదేశాలు

హైదరాబాద్:అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్ష ణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పోలీ సులతో అసభ్యంగా ప్రవర్తించారన్న పోలీ సుల వాదనకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించింది.ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేలా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని హైకోర్టు సూచించింది. ఆ నివేదికను అసెంబ్లీ స్పీకర్ ముందు ఉం చాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు స్పీకర్ ఆదేశాల మేరకే వ్యవహరి ంచి ఉంటే.. వారిపై చర్యలు తీసుకునే అంశం స్పీకర్ పరిధిలోకి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది.అసెంబ్లీ వ్యవహారాల్లో స్పీకర్‌కు ఉన్న అధికారాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది.

ఉద్యోగుల్లో సామర్థ్యాలను పెంచడమే
'మిషన్ కర్మయోగి' లక్ష్యం



విజయవాడ, సెప్టెంబర్ 29 : ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్యాల పెంపు, పరిపాలనా నైపుణ్యాలను మెరుగు పరచడమే లక్ష్యంగా 'మిషన్ కర్మయోగి' వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. నైపుణ్యం కలిగిన యువత మన దేశానికి బలమని తెలిపారు. ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలన్నింటినీ తెలు గువాళ్లే లీడ్ చేస్తున్నారని వెల్లడించారు. ఉద్యోగులకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ట్రైనింగ్ అవసరమని చెప్పుకొచ్చారు. విజయ వాడలో (మంగళవారం) 'మిషన్ కర్మ యోగి' కార్యక్రమంలో సీఎం పాల్గొన్నా రు. విజయవాడలోని అంబేద్కర్ కళావేది కలో 'మిషన్ కర్మయోగి' కార్యక్రమంపై ప్రాంతీయ సదస్సు నిర్వహించారు. దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబా బు ప్రసంగించారు.గతంలో తమ గ్రా మానికి సరైన రోడ్డు, నీటి సదుపాయం ఉండేదికాదని చెప్పుకొచ్చారు. ఆ రోజుల్లో 10 గ్రామాలకు ఒక ఫోన్ ఉండేని ప్రస్తావించారు. విద్యుత్ లేని గ్రామంలో జన్మించి విద్యుత్ సంస్కరణలు తీసుకువచ్చానని ఉద్ఘాటించారు. వచ్చే 20 ఏళ్లు భారత్‌కు చాలా ముఖ్యమని వివరించారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన అనేక మార్పులను చూశానని తెలిపారు.

చేగుంటలో అండర్ 15 అండర్ 18 ఖేలో
ఇండియా (అస్మిత) రగ్బీ పోటీలు

చేగుంట సెప్టెంబర్ 29 మెదక్ టుడే న్యూస్

చేగుంటలోని మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో నేడు బుధవారం తేదీ 30- 9- 2026 అండర్ 15,అండర్ 18 బాలికల (అస్మిత) ఖేలో ఇండియా రగ్బీ పోటీలు కలవు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారిణిలు ఎన్ఎస్ ఆర్ఎస్ ఫాంలో పూర్తి వివరాలు పొందుపరిచిన వారు అర్హులు. అండర్ 15 పోటీల్లో పాల్గొని బాలికలు 2011,2012, 2013 సంవత్సరంలో జన్మించిన వారై ఉండాలి. 2013 లో జన్మించిన వారు స్పెషల్ పర్మిషన్ కింద డాక్టర్ వద్ద ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకొని రావాలనీ, అలాగే అండర్ 18 బాలికలు 2008,2009 జన్మించిన వారే ఉండాలనీ, 2010లో జన్మించిన వారు డాక్టర్ దగ్గర ఫిజికల్ ఫిట్నెస్ సర్టిఫికెట్ తీసుకొని రావలెననీ ఈ పోటీల్లో పాల్గొని క్రీడాకారిణులు ఎలిజిబుల్ ఫామ్ నింపుకొని తీసుకొని రావాలని, ఈ పోటీలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం గణేశ్ కుమార్ తెలిపారు.



మెట్లపై నుండి జారి పడి వ్యక్తి మృతి

చేగుంట, సెప్టెంబర్ 29 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామానికి చెందిన ఆరుట్ల గొండ స్వామి, తండ్రి బాల్ రాజ్, వయసు 56 సం.లు, కులం ఎస్సీ (మాల), వృత్తి వ్యవసాయంఅనే వ్యక్తి ప్రమాదవశాత్తు మృతి చెందాడు.తేదీ 28-09-2026నాడు సాయంత్రం సుమారు 05:00 గంటల సమయంలో తన ఇంటి నుండి బయటకు వెళ్తుండగా, ఇంటి ముందర గల మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం.ఈ విషయంపై మృతుని భార్య ఆరుట్ల సిద్ధమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.




విద్యార్థులకు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి
కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకట్రాంరెడ్డి

చేగుంట సెప్టెంబర్ 29 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల మక్క రాజుపేట లో సాంఘిక శాస్త్రం క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పదవి విరమణ పొందుతున్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మీర్జా పల్లిలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు నూలి వెంకటం మణ రావు గారిని సాంఘిక శాస్త్రం ఫోరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్కరాజ్ పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చేసినటువంటి సేవలు ఎప్పటికీగుర్తుండిపోతాయని, అదేవిధంగా ఉద్యోగానికి మాత్రమేనని,జీవితాన్ని కాదని అని, పదవి విరమణ తర్వాత వారి జీవితాన్ని దేశం గురించి పనిచేయాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్,పెంట గౌడ్,మంగ రాణి, నరసింహారావు, ఆంజనేయులు పవన్, యాదగిరి, సునీత హెలెన్, రమ్య శ్రీ, పద్మ తదితరులు పాల్గొన్నారు



పేద ప్రజలకు బాసటగా



పాపన్నపేట,సెప్టెంబర్,29, మెదక్ టుడే న్యూస్:

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ బాసటగా నిలుస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు. పాపన్నపేటకు చెందిన నిజాముద్దీన్ కు ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స జరిగింది. ఈసందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మంగళవారం కార్యాలయంలో రూ. 75 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అతడికి అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నరేందర్ గౌడ్,ముద్దాపూర్ సర్పంచ్ నాగరాజు,పాపన్నపేట ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ తదితరులు ఉన్నారు.

దర్శనమిస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదం పొంచి ఉంది
వడియారం గ్రామంలో కంచె లేకుండా

చేగుంట సెప్టెంబర్ 29 మెదక్ టుడే న్యూస్

చేగుంట మండలం వడియారం గ్రామ శివారులో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది.రోడ్డు పక్కనే ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్ల పొదలు అల్లుకుపోయి, ఎలాంటి రక్షణ కంచె లేకుండా ఉంది. చిన్న పిల్లలు, పశువులు, దారిన వెళ్లే వారికి తీవ్ర ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇదే రోడ్డులో రాకపోకలు ఎక్కువగా ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి, పొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



రాంపూర్ లో పెద్దమ్మ ఆలయానికి బోరు మోటార్‌తో పాటు
లక్ష విరాళం మొహమ్మద్ రఫీ

చేగుంట మండలం రాంపూర్ గ్రామంలోని నూతన పెద్దమ్మ ఆలయానికి చేగుంట మండలం ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ తనవంతు సహాయాన్ని అందించారు. ఆలయ అవసరాల కోసం బోరు వేయించడంతో పాటు బోరు మోటార్‌ను కూడా సమకూర్చేందుకు ముందుకు వచ్చారు. అదేవిధంగా ఆలయ నిర్మాణ, అభివృద్ధి పనుల కోసం రూ.లక్ష నగదు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ రఫీ మాట్లాడుతూ గ్రామంలోని ఆలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందించడం సంతోషంగా ఉందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో రాంపూర్ సర్పంచ్ నాగమణి సుదర్శన్ ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొని మహమ్మద్ రఫీకి అభినందనలు తెలిపారు. ముస్లిం సమాజానికి చెందిన వ్యక్తి హిందూ ఆలయ అభివృద్ధికి బోరు, మోటార్‌తో పాటు నగదు విరాళం అందించడం గ్రామంలో సామరస్యానికి నిదర్శనంగా నిలిచాడు రాంపూర్ గ్రామ పెద్దలు కాశీనాథ్ సాయికుమార్ భాస్కర్ రాములు కిష్టయ్య స్వామి నాగులు ఎల్లం ప్రశాంత్ అశోక్ సాయి కుమార్ స్వామి సురేష్ చంద్రం రఘుపతి గణేష్ రాజు భాస్కర్, అధిక సంఖ్యలో పాల్గొన్నారు



కాంగ్రెస్ కార్యకర్త అంత్యక్రియల్లో పాల్గొన్న
యువ నాయకుడు శ్రీకాంత్ సంద్రుగు



చేగుంట, సెప్టెంబర్ 29 - మెదక్ టుడే న్యూస్:

చేగుంట మండలం చిట్టోజిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరుట్ల పెద్ద కొండా స్వామి మృతి చెందారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు శ్రీకాంత్ సంద్రుగు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చిట్టోజిపల్లికి వెళ్లి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ. 5000 అందజేశారు.

క్లస్టర్--3లో మెదక్ షీ టీమ్‌కు ప్రథమ స్థానం



- మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణలో విశేష ప్రతిభ
- అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్

మెదక్, సెప్టెంబర్ 29 మెదక్ టుడే న్యూస్:

మహిళల భద్రత, ఈవ్‌టీజింగ్ నివారణ, అవగాహన కార్యక్రమాల్లో మెదక్ జిల్లా షీ టీమ్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి క్లస్టర్--3లో ప్రథమ స్థానంలో నిలిచింది. గత ఎనిమిది నెలలుగా షీ టీమ్ చేపట్టిన నిరంతర పర్యవేక్షణ, అవగాహన కార్యక్రమాలు, సమర్థవంతమైన చర్యలకు ఈ గుర్తింపు నిదర్శనమని అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ తెలిపారు.మహిళలు, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ విద్యాసంస్థలు, బస్టాండ్లు, రద్దీ ప్రాంతాల్లో నిఘా కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఈవ్‌టీజింగ్, మహిళల వేధింపులను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.ప్రథమ స్థానం సాధించిన షీ టీమ్ సిబ్బందిని అదనపు ఎస్పీ అభినందించారు. భవిష్యత్‌లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేసి మహిళలకు మరింత భద్రత కల్పించాలని సూచించారు.

పోగొట్టుకున్న ఫోన్ల రికవరీలో
పాపన్నపేట పోలీసుల సత్తా



- 589 సెల్‌ఫోన్లు రికవరీ..
- బాధితులకు అప్పగింత


పాపన్నపేట,సెప్టెంబర్,29, మెదక్ టుడే న్యూస్:

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో పాపన్నపేట పోలీసులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 601 ఫోన్లను గుర్తించి, వాటిలో 589 ఫోన్లను (98 శాతం) రికవరీ చేశారు.మంగళవారం మరో 12 సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. వీటి విలువ సుమారు రూ.2.04 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

మీసేవ ద్వారా అందిన ఫిర్యాదుల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్లను గుర్తించి రికవరీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తమ ఫోన్లు తిరిగి లభించడంతో బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

కారులో ఆకస్మికంగా మంటలు..
తండ్రి సజీవదహనం కుమారుడికి గాయాలు

అమరావతి : ఏపీలోని గుంటూరు జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఐపీడీ కాలనీలో నివసిస్తున్న హరికృష్ణ డయాలసిస్ కోసం కొడుకు అఖిలేష్‌తో కలసి కారులో ఆసుపత్రికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. మరికొద్ది నిమిషాల్లో అపార్ట్‌మెంట్‌కు చేరుకునే సమయంలో కారు భారీ శబ్దంతో పేలిపోయింది.పేలుడి శబ్దానికి కారు డోరుల లాక్ అయ్యాయి. పేలుడికి మంటలు రావడంతో స్థానికులు కారు ముందు అద్దాలను ధ్వంసం చేసి కుమారుడిని స్వల్పగాయాలతో కాపాడగా కారులో మంటలు తీవ్రంగా కావడంతో వెనుకసీట్లో తండ్రి హరికృష్ణను రక్షించలేకపోయారు. దీంతో తండ్రి కారులోనే సజీవదహన మయ్యాడు. పోలీసులు రంగంలోకి దిగి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



వర్గల్ సరస్వతి, కొమురవెల్లి మల్లన్న ఆలయాల్లో అమీన్‌పూర్ మున్సిపల్
మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు

- ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థన
- అమీన్‌పూర్ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయం: తుమ్మల పాండురంగారెడ్డి

అమీన్‌పూర్,సెప్టెంబర్ 29:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన వర్గల్ విద్యా సరస్వతి క్షేత్రంతో పాటు ప్రసిద్ధ కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయాలను మంగళవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా వర్గల్ క్షేత్రానికి చేరుకున్న ఆయనకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అక్కడ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించారు. విద్యార్థులకు చక్కటి విద్య, విజ్ఞానం లభించాలని, భావితరాలు ఉన్నత స్థాయికి ఎదగాలని అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ దర్శన కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు తలారి రాములు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. దర్శనానంతరం ఆలయ వేద పండితులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.



క్రీడా పోటీల విజేతలను సత్కరించిన గీతం

- ఇదే స్ఫూర్తిని ముమ్ముందూ కొనసాగించాలని విద్యార్థులకు గీతం నాయకత్వం సూచన

పటాన్‌చెరు, సెప్టెంబర్ 29:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి


క్రీడా, సాంస్కృతిక పోటీల విజేతలుగా నిలిచిన విద్యార్థులను మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాదులో సత్కరించారు. ఇదే స్ఫూర్తిని ముమ్ముందూ కొనసాగించి, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తేవాలని వారిని ప్రోత్సహించారు. గీతం విశాఖపట్నం ప్రాంగణంలో సెప్టెంబర్ 26-27 తేదీలలో నిర్వహించిన ప్రతిష్టాత్మక డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి మెమోరియల్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం హైదరాబాదులో విద్యార్థులు సత్తా చాటారు. విజేతలందరినీ గీతం నాయకత్వం సత్కరించి, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది.గీతం క్యాంపస్ లైఫ్, క్రీడా విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగిన అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు ప్రాంగణాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సుమారు 555 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, అలాగే శాస్త్రీయ, పాశ్చాత్య నృత్యం, స్కిట్లు, సంగీతం వంటి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు పోటీపడ్డారు. ఆయా పోటీలలో వారు చూపిన ప్రతిభ ఆధారంగా, వివిధ జాతీయ స్థాయి పోటీలలో గీతం తరఫున ప్రాతినిధ్యం వహించడానికి అత్యుత్తమ విద్యార్థులు, జట్లను ఎంపిక చేశారు.అథ్లెటిక్స్ లో గీతం హైదరాబాదు విద్యార్థులు అద్భుత ప్రదర్శన కనబరిచారు. పురుషుల జట్టు 200 మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలే, షాట్ పుట్ లో స్వర్ణ పతకాలతో పాటు, 100మీ స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రోలలో కాంస్య పతకాలతో సహా మొత్తం ఏడు పతకాలను కైవసం చేసుకుంది. మహిళల జట్టు 100మీ, 200మీ, 1500మీ పరుగు పందాలు, 4ఇ100మీ రిలేలలో స్వర్ణ పతకాలతో పాటు స్ప్రింట్, షాట్ పుట్, డిస్కస్ త్రో ఈవెంట్లలో రజత, కాంస్య పతకాలతో సహా పది పతకాలను గెలుచుకుంది.
టీమ్ ఈవెంట్లలో (బృందంగా పాల్గొనే పోటీలలో), గీతం పురుషుల, మహిళల జట్లు టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మిక్స్ డ్ డబుల్స్ పికిల్ బాల్ లలో రజత పతకాలను సాధించాయి.సాంస్కృతిక కార్యక్రమాలలో, గీతం హైదరాబాదు బృందాలు బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కల్చరల్ ఛాంపియన్ షిప్ లో మొదటి బహుమతిని కైవసం చేసుకున్నాయి. వారు తమ అద్భుతమైన ప్రతిభను, పోటీతత్వాన్ని ప్రదర్శిస్తూ, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, స్కిట్ల పోటీలలో రెండవ స్థానాన్ని కూడా సాధించారు.గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు విజేతలైన విద్యార్థులను, జట్లను పతకాలు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలతో సత్కరించి, వారి విజయాలకు అభినందించారు. రాబోయే పోటీలలో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి, అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలంటూ వారిని ప్రోత్సహించారు.





తిరుపతిలో ఘోర ప్రమాదం
క్రేన్ కూలి ముగ్గురు కార్మికులు మృతి

తిరుపతి : తిరుపతి పట్టణంలో ఘోర ప్రమాదం జరిగింది. క్రేన్ కూలిన ఘటనలో ముగ్గురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. డీబీఆర్ రోడ్డు ప్రాంతంలో జరుగుతున్న భవన నిర్మాణ ప్రాంతంలో క్రేన్ ఒక్కసారిగా కుప్ప కూలింది.దీంతో అక్కడ పనిచేస్తున్న ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గాయపడ్డ క్షతగాత్రులను వెంటనే రుయా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



రామచంద్రాపురంలో ఆలయాల వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు

- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశం

రామచంద్రాపురం,సెప్టెంబర్ 29: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం 268 డివిజన్ పరిధిలోని చెరువు కట్టపై ఉన్న ప్రముఖ ఆలయాలు, కమ్యూనిటీ హాల్‌కు సీసీ రోడ్డు నిర్మించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. చెరువు కట్టపై కొలువైన పోచమ్మ దేవాలయం, నాగులమ్మ గుడి, దుర్గామాత ఆలయంతో పాటు స్వర్గీయ మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కమిటీ హాల్ వరకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్డు నిర్మించాలని స్థానిక నాయకుడు కుమార్ గౌడ్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, మాజీ కార్పొరేటర్ తొంట



అంజయ్యతో కలిసి సదరు ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జీహెచ్ఎంసీ/సీఎంసీ ఇంజనీరింగ్ అధికారులైన డీఈ వెంకటరమణ, ఏఈ శివకుమార్‌లను అక్కడికి పిలిపించి మాట్లాడారు. ఆలయాలు, కమిటీ హాల్‌కు భక్తులు, ప్రజలు సులభంగా చేరుకునేలా వెంటనే సీసీ రోడ్డు నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు (ఎస్టిమేషన్లు) సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ప్రజలు తమ ప్రాంత సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి చొరవ చూపుతానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐలపురం ఐలేష్ యాదవ్, నాయకులు మురళీధర్ రెడ్డి, ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ అప్పల భాస్కర్, చిగురు శ్రీనివాస్, గాంధీ శ్రీనివాస్, కిరణ్ గౌడ్, మానయ్య, సతీష్ గౌడ్, నాగరాజు,శంకర్ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

- తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు..
- అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఆదేశం

పటాన్‌చెరు సెప్టెంబర్ 29: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నామని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పటాన్‌చెరులోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిళ్ల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి, ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నియోజకవర్గంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అవసరమైన చోట్ల తక్షణమే నూతన బోర్లు వేయించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వీధి దీపాలపై అధికంగా ఫిర్యాదులు అందుతున్నాయని, అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను పరిష్కరించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా పారిశుద్ధ్య విభాగానికి స్వీపింగ్ మెషీన్లు, టిప్పర్లను కొనుగోలు చేశామని, త్వరలోనే వాటిని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. వారానికి ఒకసారి నిర్వహించే ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్‌లో అధికారులతో పాటు తాను కూడా పాల్గొంటానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, డీఈలు కృష్ణవేణి, వెంకటరమణ, చరణ్ సింగ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



22-ఏ ఎత్తివేస్తే ప్రభుత్వ భూములు మాయం

- నిషేధిత జాబితా తొలగింపుతో భూకబ్జాదారులకు రెక్కలు
- భవిష్యత్ తరాలకు ప్రభుత్వ ఆస్తులు అసలు దక్కవు
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గితే ప్రభుత్వ భూములకు రక్షణ కరువే
- 22-ఏ ఉండగానే భూములను మింగేస్తున్నారు.. తొలగిస్తే ఒక్క అంగుళం కూడా మిగలనివ్వరు
- టీజేఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ

హైదరాబాద్,సెప్టెంబర్,29, మెదక్ టుడే న్యూస్:

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా రక్షణ కల్పించేందుకు అమలులో ఉన్న నిషేధిత జాబితా 22-ఏ ను ఎత్తివేయడం వల్ల ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం (టీజేఎస్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటీ రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములకు రక్షణగా ఉన్న వ్యవస్థను బలహీనపరిస్తే భూకబ్జాదారులకు మరింత అవకాశం కల్పించినట్లవుతుందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ భూములపై కన్నేసిన కొందరు వ్యక్తులు మొదట ఆక్రమణలకు పాల్పడి, అనంతరం వాటిని 100 గజాలలోపు ప్లాటుగా విభజించి రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో విక్రయిస్తున్నారనే ఆరోపణలు అనేక ప్రాంతాల్లో వినిపిస్తున్నాయని గౌటీ రామకృష్ణ తెలిపారు. ప్రభుత్వ భూములకు సంబంధించిన రికార్డులు, సర్వే నంబర్లు, హక్కులు, వర్గీకరణ వంటి అంశాలను పూర్తిగా పరిశీలించకుండానే నిషేధిత జాబితా నుంచి భూములను తొలగిస్తే భవిష్యత్‌లో వివాదాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

22-ఏ ఉండగానే కబ్జాలు

22-ఏ జాబితా అమల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, ప్లాట్లుగా విభజించడం, యదేచ్ఛగా రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎంతో ముఖ్యమైన 22-ఏ రక్షణను తొలగిస్తే ప్రభుత్వ భూములను గుర్తించడం, తిరిగి స్వాధీనం



చేసుకోవడం ఎవరి తరం కాకుండా పోతుందన్నారు. 22-ఏ ఉండగానే ప్రభుత్వ భూములను మింగేస్తున్న కబ్జాదారులు అదే రక్షణను తొలగిస్తే ఒక్క అంగుళం భూమిని కూడా మిగలనివ్వరు అని గౌటీ రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.

కబ్జాలకు కళ్లెం ఎవరు.?

ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. భూముల రికార్డుల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే వాటిని సరిదిద్దేందుకు ప్రత్యేక పరిశీలన చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే 22-ఏ నుంచి భూములను తొలగించే ముందు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే విభాగాల రికార్డులను సమగ్రంగా సరిపోల్చాలని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ భూములపై ఇప్పటికే జరిగిన ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్లు, అనుమానాస్పద లావాదేవీలపై కమిటీ ఏర్పాటు చేసి ప్రత్యేక విచారణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవహారాలను కూడా అధికారులు బహిర్గతం చేసి వాటిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటో తెలపాలని ఆయన కోరారు.

రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

రాజకీయ నేతల ఒత్తిళ్లకు ప్రభుత్వం తలొగ్గి 22-ఏను ఎత్తివేస్తే అది కేవలం ప్రభుత్వ భూముల సమస్యను అసలు తీర్చదని దాని వల్ల ప్రభుత్వ భూమి ఎక్కడ మిగలదని భవిష్యత్ తరాలకు చెందాల్సిన ప్రజా ఆస్తి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంటుందని గౌటీ రామకృష్ణ పేర్కొన్నారు.ప్రభుత్వ భూముల విషయంలో ఎలాంటి మినహాయింపులు, సడలింపులు ఇచ్చినా పూర్తి పారదర్శకత పాటించాలని, భూముల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. 22-ఏ తొలగింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే ముందు ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

ప్రజా ఆస్తుల పరిరక్షణే బాధ్యత

ప్రభుత్వ భూమి ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, అది ప్రజల ఆస్తి అని గౌటీ రామకృష్ణ స్పష్టం చేశారు. రేపటి తరాలకు చెందాల్సిన భూములను ఈరోజే కబ్జాలు, అక్రమ లావాదేవీలకు గురిచేసే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ భూములను గుర్తించి వాటి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 22-ఏ రక్షణను తొలగించే ఏ నిర్ణయమైనా ప్రజా ప్రయోజనాలు, ప్రభుత్వ ఆస్తుల భద్రత, భవిష్యత్ తరాల హక్కులను దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఉండాలని గౌటీ రామకృష్ణ స్పష్టం చేశారు.



సాధారణ దగ్గు, జలుబు కోవిడ్‌ల మధ్య

లక్షణాలు ఎలా ఉంటాయి ఎలా గుర్తించాలి

చలికాలం ప్రారంభమయ్యే సమయంలో కోవిడ్-19, ఆర్ఎస్వీ, ఫ్లూ, సాధారణ జలుబు వంటి శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా కనిపిస్తాయి. వీటిలో చాలా వ్యాధుల లక్షణాలు ఒకేలా ఉండడంతో పిల్లలకు వచ్చిన ఇన్‌ఫెక్షన్ ఏదో గుర్తించడం కొన్ని సార్లు కష్టంగా ఉంటుంది. దగ్గు, ముక్కు కారడం, గొంతు నొప్పి వంటి లక్షణాలు కనిపించినప్పుడు పిల్లలను స్కూల్‌కు పంపించాలా, ఇంట్లోనే ఉంచాలా అనే సందేహం తల్లిదండ్రులకు వస్తుంది. అనారోగ్యంగా ఉన్న పిల్లలను స్కూల్‌కు పంపించడం వల్ల వారు కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉండడంతో పాటు, తోటి విద్యార్థులకు, సిబ్బందికి కూడా ఇన్‌ఫెక్షన్ వ్యాపించే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ ఇన్‌ఫెక్షన్లు తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది.

వైరస్‌ల వచ్చే దగ్గు, జలుబు..

సాధారణ జలుబు వివిధ రకాల వైరస్‌ల వల్ల వస్తుంది. దగ్గు, తుమ్ములు, గొంతు నొప్పి, ముక్కు కారడం వంటి లక్షణాలు సాధారణంగా కనిపిస్తాయి. ఇవి ఎక్కువగా స్వల్పంగా ఉండి, దాదాపు 7 నుంచి 10 రోజుల్లో తగ్గిపోతాయి. కోవిడ్-19 మాత్రం సార్స్-కోవ్-2 అనే వైరస్ వల్ల వస్తుంది. దీని లక్షణాలు సాధారణంగా 7 నుంచి 14 రోజుల వరకు ఉంటాయి. కొందరిలో మూడు నుంచి నాలుగు వారాల వరకు కొనసాగుతాయి. దగ్గు, గొంతు నొప్పి, ముక్కు కారడంతోపాటు శరీర నొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తలనొప్పి, అలసట, జ్వరం, రుచి లేదా వాసన కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటి జీర్ణవ్యవస్థకు సంబంధించిన లక్షణాలు కూడా కొందరిలో కనిపించే అవకాశం ఉంది.

ఫ్లూ లక్షణాలు అయితే..

ఫ్లూ లక్షణాలు సాధారణ జలుబు లేదా కోవిడ్‌తో పోలిస్తే అకస్మాత్తుగా మొదలయ్యే అవకాశం ఉంది. ఇవి సాధారణంగా 3 నుంచి 7 రోజుల పాటు కొనసాగుతాయి. కోవిడ్‌లో కనిపించే కొన్ని లక్షణాలు ఫ్లూలోనూ ఉంటాయి. అయితే రుచి లేదా వాసన కోల్పోవడం సాధారణంగా ఫ్లూ లక్షణంగా కనిపించదు. ఆర్ఎస్వీ లక్షణాలు జలుబును పోలి ఉన్నప్పటికీ, ఆకలి తగ్గడం కూడా కనిపిస్తుంది. ఇది ఊపిరితిత్తులను ప్రభావితం చేసి ముఖ్యంగా చిన్నారులు, శిశువుల్లో తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, ఆసుపత్రిలో చేరే పరిస్థితికి దారితీస్తుంది. దీని లక్షణాలు మూడు నుంచి నాలుగు వారాల వరకు కొనసాగుతాయి. అందువల్ల వైరస్ ఏదో కచ్చితంగా తెలియకపోయినా, అనారోగ్యంగా ఉన్న పిల్లలను ఇంట్లో ఉంచడం ద్వారా ఇతరులకు వ్యాధి వ్యాప్తిని తగ్గించవచ్చు.

జాగ్రత్తలు ముఖ్యం..

పిల్లలను స్కూల్‌కు పంపాలా వద్దా అనే విషయంలో వారు తరగతి గదిలో సాధారణ కార్యకలాపాల్లో సౌకర్యంగా పాల్గొనగలరా అనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. అయితే గత 24 గంటల్లో జ్వరం వచ్చినా, విరేచనాలు, వికారం లేదా వాంతులు ఉన్నా పిల్లలను స్కూల్‌కు పంపకుండా ఇంట్లో విశ్రాంతి ఇవ్వడం మంచిదని సూచిస్తున్నారు. లక్షణాలను బట్టి మాత్రమే కోవిడ్‌ను గుర్తించడం చాలా సందర్భాల్లో సాధ్యం కాదు. అనుమానం ఉంటే ఇంట్లో కోవిడ్ పరీక్ష చేయవచ్చు. పరీక్ష పాజిటివ్‌గా వస్తే ఫలితం సాధారణంగా నమ్మదగినదే అయినప్పటికీ, నెగెటివ్ ఫలితం వచ్చినంత మాత్రాన ఇన్‌ఫెక్షన్ లేదని పూర్తిగా నిర్ధారించలేం. లక్షణాలు కొనసాగితే 48 గంటల తర్వాత మళ్లీ పరీక్ష చేయడం లేదా వైద్యుల సూచన మేరకు పీసీఆర్ పరీక్ష చేయించుకోవచ్చు. కోవిడ్, ఫ్లూ టీకాలను ఆరు నెలలు దాటిన పిల్లలకు, వైద్యపరంగా ఎలాంటి అభ్యంతరాలు లేనప్పుడు ఇవ్వాలని సంబంధిత వైద్య సంస్థలు సూచిస్తున్నాయి. టీకా తీసుకున్న తర్వాత కూడా ఇన్‌ఫెక్షన్ వచ్చే చాన్స్ ఉంటుంది, కానీ తీవ్రమైన అనారోగ్యం, ఆసుపత్రిలో చేరే ప్రమాదాన్ని తగ్గించడంలో టీకాలు సహాయపడతాయి. సాధారణంగా చాలా మంది పిల్లలు ఇంట్లోనే కోలుకుంటారు. అయితే మందులతోనూ జ్వరం తగ్గక పోవడం, తినడం లేదా తాగడంలో ఇబ్బంది, శ్వాస తీసుకోవడంలో సమస్యలు వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్య సహాయం తీసుకోవాలి.



అర్హులైన ప్రతి పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్ : త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ ,తన కూతుర్లు శ్రీహిత, శ్రీహర్షితతో కలిసి ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి పట్టభద్రుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.2023 కంటే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. గత ఎన్నికల్లో ఓటు వేశాం కాబట్టి ఇప్పుడు మళ్లీ నమోదు అవసరం లేదని భావించవద్దని సూచించారు. ఎన్నికలుజరుగనున్న ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లోని అర్హులైన పట్టభద్రులు నిర్దీత గడువులోగా దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేసి



ఓటరు నమోదును చేసుకోవాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియలో పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో యువతకు సహకరించాలని మాజీ మంత్రి విన్నవించారు.

కోర్టు స్టే ఉన్నా పొలాల్లో పనులకు యత్నం

అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం

మాగనూరు : మండల కేంద్రం మాగనూరు మీదుగా నిర్మించనున్న భారత్‌మాల రహదారి బైపాస్‌కు సంబంధించి భూసేకరణ వ్యవహారం మరోసారి ఉద్రిక్తతకు దారితీసింది. తమ భూములకు ప్రభుత్వం నిర్ణయించిన పరిహారం సరిపోవడం లేదని పేర్కొంటూ బాధిత రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో స్టే అమల్లో ఉన్నప్పటికీ అధికారులు తమ పొలాల్లో పనులు చేపట్టేందుకు ప్రయత్నించారని రైతులు ఆరోపించారు.మంగళవారం రెవెన్యూ, ఎన్‌హెచ్ఏఐ అధికారులు మక్తల్, ఊట్కూర్, నారాయణపేట తదితర పోలీస్‌స్టేషన్లకు చెందిన సిబ్బంది సమక్షంలో రహదారి పనులు చేపట్టేందుకు అధికారులు ప్రయత్నించారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను గౌరవించి పనులు నిలిపివేయాలని వారు అధికారులను కోరారు. అయినప్పటికీ అధికారులు తమ పొలాల్లోకి వచ్చి పనులు చేపట్టేందుకు ప్రయత్నించడంతో



రైతులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులు, అధికారుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటుచేసుకుంది.

తమకు న్యాయం జరిగే వరకు భూముల్లో పనులు చేపట్టేందుకు అనుమతించబోమని రైతులు స్పష్టం చేశారు. రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవడంతో చివరకు అధికారులు అక్కడి నుంచి వెనుదిరిగారు. కోర్టు ఆదేశాలు అమలు చేయాల్సిందే .తమ జీవనాధారమైన భూములను రహదారి నిర్మాణం కోసం తీసుకుంటున్న ప్రభుత్వం ముందుగా న్యాయబద్ధమైన పరిహారం నిర్ణయించాలని బాధిత రైతులు డిమాండ్ చేశారు.

కోర్టు నుంచి స్టే ఆర్డర్ ఉన్న సమయంలో పనులు చేపట్టేందుకు ప్రయత్నించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానం ఆదేశాలను అధికారులు గౌరవించి, తమకు న్యాయం జరిగే వరకు భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దని కోరారు. భూములు కోల్పోతున్న రైతుల అభ్యంతరాలను పరిష్కరించకుండా పోలీసు బలగాల సమక్షంలో పనులు చేపట్టేందుకు ప్రయత్నించడం వల్ల పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోందని స్థానికులు పేర్కొన్నారు.

మెదక్ టుడే దిన పత్రిక

బుధవారం, సెప్టెంబర్ 30, 2026

'సర్' తర్వాత జరిగే తొలి ఎన్నిక! ప్రధాన పార్టీలకు సెమీ ఫైనల్‌గా 'ఖైరతాబాద్'



హైదరాబాద్ :వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఖైరతాబాద్ ఉప ఎన్నికను సెమీఫైనల్‌గా భావిస్తున్న ప్రధాన రాజకీయ పార్టీలు, తమ రాజకీయ చతురతను తేల్చుకోవడానికి సిద్ధం అవుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌లో జరిగిన రెండు ఉప ఎన్నికల్లోనూ గెలిచిన కాంగ్రెస్, ఖైరతాబాద్ లోనూ విజయం సాధించి హైదరాబాద్ నగరంలో పట్టును నిరూపించుకోవాలన్న వ్యూహంతో ఉంది.గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్‌ను గెలుచుకున్న బీఆర్ఎస్ తిరిగి ఈ స్థానాన్ని దక్కించుకోవడం ద్వారా రాష్ట్ర రాజకీయాలకు బలంగా ఓ సంకేతాన్ని పంపాలని భావిస్తోంది. తెలంగాణలో అధికారం సాధించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు చెబుతున్న బీజేపీ ఉప ఎన్నికలో గెలిచి కేడర్‌ను ఉత్సాహపరచాలని ప్రయత్నాలు చేస్తోంది. రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత జరిగే మొదటి ఎన్నిక కావడంతో ఈ రకంగా కూడా దీనికి ఎక్కువగా ప్రాధాన్యం ఏర్పడింది. ఖైరతాబాద్ స్థానం ఖాళీ అయినట్లు గెజిట్ నోటిఫికేషన్ వెలువడినందున త్వరలోనే ఇక్కడ ఎన్నిక ఉండొచ్చని రాజకీయ పార్టీలు అంచనా వేసుకుంటున్నాయి.రెండో స్థానంలో దానం2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్?ఎస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు 63,068 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డికి 34,666, కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డికి 33,549 ఓట్లు వచ్చాయి. 28,402 ఓట్ల ఆధిక్యంతో బీఆర్?ఎస్ పార్టీ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం దానం అధికార కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి బరిలో దిగి ఓటమి చెందారు. బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి ఎంపీగా గెలుపొందగా, బీఆర్?ఎస్ అభ్యర్థి పద్మారావుకు అక్కడ మూడో స్థానం దక్కింది. కిషన్‌రెడ్డికి అత్యధికంగా 4,73,012 ఓట్లు రాగా, దానం నాగేందర్‌కు 4,23,068, పద్మారావుకు 1,29,586 ఓట్లు వచ్చాయి.లోక్‌సభ ఫలితంలో బీఆర్ఎస్ఇదే లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని ఖైరతాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో మాత్రం బీఆర్?ఎస్? అభ్యర్థికి ఆధిక్యం రాగా, రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీలు నిలిచాయి. ఇక్కడ పద్మారావుకు 67,368 ఓట్లు, దానం నాగేందర్‌కు 45,358, కిషన్? రెడ్డికి 38,094 ఓట్లు వచ్చాయి. లోక్‌సభ ఫలితంలో బీఆర్?ఎస్ మూడో స్థానంలో నిలిచినా, ఖైరతాబాద్‌లో మాత్రం 22 వేల ఓట్ల ఆధిక్యం సాధించడం ఆ పార్టీకి అక్కడ ఉన్న పట్టుకు నిదర్శనంగా చూడవచ్చు. కానీ వచ్చేది ఉప ఎన్నిక కావడంతో అనేక అంశాలు ప్రభావం చూపుతాయని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.అభ్యర్థులెవరో, పార్టీలు ఎటు మొగ్గుచూపుతాయోఉప ఎన్నికలో కాంగ్రెస్ నుంచి దానం నాగేందర్ పోటీ చేయడం దాదాపు ఖరారనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన పీజేఆర్? కుమార్తె విజయారెడ్డి తదితరులు కూడా ప్రయత్నించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. బీఆర్?ఎస్ అభ్యర్థి ఎవరన్నది ఇక్కడ ప్రస్తుతం కీలకమైన అంశం కానుంది.మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కుమారుడు తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు ప్రయత్నిస్తుండగా, పీజేఆర్? కుమారుడు మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి పేరు కూడా వినిపిస్తోంది. బీజేపీ తరఫున మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మళ్లీ బరిలోకి దిగే అవకాశాలుండగా, ాళీగా ఉన్నట్లు శాసనసభ సెక్రటరీ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. 2023 నాటి అసెంబ్లీ ఎన్నికల్లో అక్కడి నుంచి బీఆర్?ఎస్? తరఫున గెలిచిన దానం నాగేందర్ అనర్హత 2024 ఏప్రిల్ 23 నుంచే అమల్లోకి వచ్చినట్లు తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు మేరకు ఈ నోటిఫికేషన్ జారీ చేసినట్లు శాసనసభ సెక్రటరీ తిరుపతి తెలిపారు.

మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులను గుర్తించండి.. డీజీపీకి హైకోర్టు ఉత్తర్వులు



హైదరాబాద్, సెప్టెంబర్ 29 :
తెలంగాణ అసెంబ్లీ దగ్గర జరిగిన ఘటనపై దాఖలైన పిటీషన్‌పై రాష్ట్ర హైకోర్టు (మంగళవారం) విచారణ చేపట్టింది. ఈ క్రమంలో డీజీపీ సీవీ ఆనంద్‌కు హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా ఎమ్మెల్యేలపై అనుచితంగా వ్యవహరించిన పోలీసులను వెంటనే గుర్తించాలని డీజీపీని ఆదేశించింది. పోలీసులపై చర్యల నివేదికను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లని హుకుం జారీ చేసింది.స్పీకర్ ఆదేశం మేరకే పోలీసులు వ్యవహరించి ఉంటే.. అది స్పీకర్ అధికార పరిధిలోకి వస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అనుచితంగా వ్యవహరించినట్లు ఆధారాలు ఏమి లేవని చెప్పింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయస్థానం సవరించింది. అసెంబ్లీ నిబంధనలు ఉల్లంఘిస్తే స్పీకర్‌కు మాత్రమే చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపింది. తదుపరి విచారణను 4 వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

'ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారు'.. కాంగ్రెస్‌పై ఎంపీ ఈటల ఆగ్రహం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: 'మేమే ఓట్లని ట్యాంపరింగ్ చేస్తే మాకు 400 ఎంపీ సీట్లు వచ్చేవి.. కానీ 240 సీట్లకు మాత్రమే బీజేపీ పరిమితం అయ్యింది' అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 'సర్' అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీఎంలను తీసుకొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యాట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.కాంగ్రెస్ ముక్త్ భారత్.. రాహుల్ గాంధీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసీని వాడుకొని వారికి పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలవలేక లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పని చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌ను ప్రతిపక్ష పదవి నుంచి తొలగించాలని ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు.

డాక్టర్ భాస్కర్ కేసు.. నిమ్స్ ఉద్యోగుల ఇళ్లలో ఏసీబీ తనిఖీలు



హైదరాబాద్ :డాక్టర్ భాస్కర్ అక్రమాస్తుల కేసులో వేగవంతమైన దర్యాప్తు నిమ్స్‌లోని ఇతర ఉద్యోగుల నివాసాల్లో ఏసీబీ అధికారుల సోదాలు తాజా తనిఖీల్లో రూ.7 లక్షల నగదు స్వాధీనం హైదరాబాద్‌లోని నిమ్స్ (నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రి అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నూరి లక్ష్మీ భాస్కర్ అక్రమాస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఈ ఉదయం నిమ్స్‌లోని పలువురు ఉద్యోగుల ఇళ్లలో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇప్పటివరకు రూ.7 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇటీవల అరెస్ట్ అయిన డాక్టర్ భాస్కర్‌కు కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించడంతో, ఆయన్ను చంచల్‌గూడ జైలుకు తరలించారు. గతంలో ఆయన నివాసంతో పాటు బంధువులు, బినామీల ఇళ్లలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ఏసీబీ ప్రాథమిక అంచనాల ప్రకారం, ఇప్పటివరకు గుర్తించిన ఆస్తుల పత్రాల విలువ రూ.6.13 కోట్లుగా ఉండగా, బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ రూ.80 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఉండొచ్చని భావిస్తున్నారు. 517.8 గ్రాముల బంగారు ఆభరణాలు, జాగ్వార్, ఆడి, టాటా నెక్సాన్ వంటి లగ్జరీ కార్లతో పాటు పలు ఫ్లాట్లు, విశాఖపట్నం సహా తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో ఓపెన్ ప్లాట్లను గుర్తించారు.సుమారు రూ.41 లక్షల బ్యాంకు డిపాజిట్లు, రూ.12 లక్షల పోస్టాఫీస్ డిపాజిట్లు, రూ.64.55 లక్షల ప్రైవేట్, మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అధికారులు కనుగొన్నారు. ఆసుపత్రి అడ్మిషన్లు, ల్యాబ్ పరికరాల కొనుగోళ్లు, కమీషన్ల రూపంలో డాక్టర్ భాస్కర్ అక్రమాలకు పాల్పడి ఈ ఆస్తులు కూడబెట్టినట్లు ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ కేసులో ఇతర ఉద్యోగుల ప్రమేయంపైనా అధికారులు దృష్టి సారించి విచారణ వేగవంతం చేశారు.

బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడి వివాదం హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్ : మహిళా ఎమ్మెల్యేలపై అసభ్య ప్రవర్తనకు ఆధారాల్లేవన్న హైకోర్టు బాధ్యులైన పోలీసులను గుర్తించాలని డీజీపీకి ఆదేశం పోలీసులపై చర్యలకు నివేదిక సిద్ధం చేయాలని సూచన నివేదికను స్పీకర్ ముందు ఉంచాలని ఆదేశం స్పీకర్ ఆదేశాలైతే చర్యలు ఆయన పరిధిలోనే ఉంటాయన్న కోర్టు అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పోలీసుల మధ్య జరిగిన ఘర్షణపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు పోలీసులతో అసభ్యంగా ప్రవర్తించారన్న పోలీసుల వాదనకు ఆధారాలు లేవని స్పష్టం చేసింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించింది.ఈ ఘటనకు బాధ్యులైన పోలీసు అధికారులను గుర్తించి, వారిపై చర్యలు తీసుకునేలా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని హైకోర్టు సూచించింది. ఆ నివేదికను అసెంబ్లీ స్పీకర్ ముందు ఉంచాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.పోలీసులు స్పీకర్ ఆదేశాల మేరకే వ్యవహరించి ఉంటే.. వారిపై చర్యలు తీసుకునే అంశం స్పీకర్ పరిధిలోకి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. అసెంబ్లీ వ్యవహారాల్లో స్పీకర్‌కు ఉన్న అధికారాలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించింది.ఈ వ్యవహారంపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను తాజాగా సవరించింది. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై పూర్తి వివరాలను సేకరించాలని ఆదేశించింది.
అసెంబ్లీ వర్షాకాల సమావేశాల సందర్భంగా గేటు వద్ద ఈ ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పోలీసులు తమతో దురుసుగా ప్రవర్తించారని బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఆరోపించారు. ఈ వ్యవహారం హైకోర్టుకు చేరింది. గా కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ఈ మరోసారి రాజకీయంగా చర్చనీయాంశమైంది.

ఎస్ఎల్‌బీసీ, కాళేశ్వరం పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలు



హైదరాబాద్, సెప్టెంబర్ 29: శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ), కాళేశ్వరం ప్రాజెక్ట్ పనులకు ఆర్మీ ఇంజినీరింగ్ అధికారుల సేవలను తెలంగాణ ప్రభుత్వం వినియోగించుకోనుంది. ఇందుకోసం ఆర్మీలోని ఇంజినీరింగ్ అధికారుల సహాయాన్ని సర్కార్ కోరింది. దీనిపై స్పందించిన ఆర్మీ ప్రధాన కార్యాలయం.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లు రాష్ట్రానికి పంపించింది. డివ్యుటేషన్‌పై ముగ్గురు అధికారులను తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పర్యవేక్షణకు ఒక ఆర్మీ అధికారి, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకు ఇద్దరు ఆర్మీ అధికారులను తీసుకోనున్నారు..ఇటీవల ఆర్మీ చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్‌తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయం తెలిసిందే. ఎస్ఎల్‌బీసీ సాంకేతిక సవాళ్లపై ఆర్మీ చీఫ్‌తో చర్చించారు. కల్నల్ పరీక్షిత్ మెహ్రా సేవలతో సానుకూల ఫలితాలు వస్తున్నాయని మంత్రి అన్నారు. ఈ సమావేశం అనంతరం ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ స్పందించి.. ముగ్గురు ఆర్మీ అధికారుల పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. మరోవైపు.. 44 కిలో మీటర్ల ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 35 కిలోమీటర్ల పనులు పెట్టుకుంది. కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణకు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించారు. మట్టి, కాంక్రీట్, పునాదుల పరీక్షలు తుది దశకు చేరాయి. ఐఐటీ బాంబే, ఏఎఫ్ఆర్ఐ ఇండియా ఆధ్వర్యంలో ఫలితాల విశ్లేషణ జరుగుతోంది. భద్రత, నాణ్యత విషయంలో రాజీ ఉండదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అట్టికా గోల్డ్‌పై ఈడీ సోదాలు.. భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్



హైదరాబాద్, సెప్టెంబర్ 29 :
అట్టికా గోల్డ్‌పై ఈడీ అధికారులు (మంగళ వారం) ఏకకాలంలో పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. 16 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నైలో రైడ్స్ చేశారు. అట్టికా గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు, షేర్ హోల్డర్స్, అనుబంధ సంస్థల్లో ఈ సోదాలు నిర్వహించారు. దొంగతనం చేసిన బంగారాన్ని అట్టికా గోల్డ్ నిర్వాహకులు కొనుగోలు చేసినట్లు ఆరోపణలు రావడంతో ఈడీ అధికారులు ఫోకస్ పెట్టారు.ఈ తనిఖీల్లో అక్రమ బంగారం ద్వారా భారీగా ఆదాయం వచ్చినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అక్రమ లావాదేవీలపై ఆరా తీశారు. ఈ సోదాల్లో భారీగా విదేశీ కరెన్సీ, బంగారం, వెండి సీజ్ చేశారు. ఆయుబ్ సహా పలువురు వ్యక్తుల నివాసాల్లో ఈ రైడ్స్ చేపట్టారు. తమ విచారణకు సహకరించకుండా కొందరు పరారైనట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఈ సోదాల్లో పలు ఫైళ్లను కూడా స్వాధీనం చేసుకుని ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

అధికారంలో లేకున్నా తగ్గని జోరు.. బీఆర్ఎస్ పార్టీకి పెరిగిన విరాళాలు



హైదరాబాద్ :ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు పెరిగిన విరా ళాలు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ. 16.4 కోట్లుగా నమోదు గత ఏడాదితో పోలిస్తే పెరిగిన పార్టీ ఫండ్స్ ఈసీకి సమర్పించిన నివేదికలో వెల్లడించిన బీఆర్ఎస్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారిన పరిణామం తెలం గాణలో అధికారం కోల్పోయి ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఓ ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అధికారంలో లేనప్పటికీ పార్టీకి విరాళాలు తగ్గకపోగా, గతేడాది కంటే పెరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ బీఆర్ఎస్ పార్టీకి రూ. 16.4 కోట్ల విరా ళాలు అందినట్లు ఎన్నికల కమిషన్‌కు సమర్పి ంచిన తాజా నివేదికలో ఆ పార్టీ పేర్కొంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో (2024- 25) పార్టీకి రూ. 15.1 కోట్ల విరాళాలు అందాయి. ప్రతిపక్షంలోకి వచ్చాక కూడా పార్టీకి నిధుల ప్రవాహం పెర గడం గమనార్హం. సాధా రణంగా అధికారంలో ఉన్న పార్టీలకే కార్పొరేట్ సంస్థలు, వ్యాపా రవేత్తల నుంచి భారీగా విరాళాలు అందు తాయనేది రాజకీయాల్లో సహజంగా వినిపించే మాట. అయితే, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్‌కు విరాళాలు పెరగడం ఈ వాదనకు భిన్నంగా ఉంది. ఇది పార్టీ ఆర్థికంగా విశ్లేషకులు భావిస్తున్నారు. రాష్ట్రంలో 2028లో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. అధికారాన్ని నిలబెట్టుకోవాలని కాంగ్రె స్, తిరిగి గద్దెనెక్కాలని బీఆర్ఎస్, తొలిసారి పాగా వేయాలని బీజేపీ తీవ్రంగా ప్రయత్ని స్తున్నాయి. ఇలాంటి కీలక శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపే అంశంగా మారింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..